

సమరయోధుల కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లఠ్కర్



నృత్యప్రదర్శనలో ప్రథమ బహుమతి సాధించిన న్యూసెంట్రల్ స్కూల్ విద్యార్థులు







గణతంత్ర సంబరం

- ఘనంగా రిపబ్లిక్‌డే వేడుకలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- అబ్బురపరిచిన శకటాల ప్రదర్శన
- ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాల ప్రదానం

(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర సంబరాలు అంబరాన్నంటాయి. వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన అబ్బురపరచింది. పోలీసుదళాల గౌరవ వందనంతో కార్యక్రమం ప్రారంభమైంది. కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లఠ్కర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. జిల్లాప్రగతిని వివరించారు. జిల్లా ఉన్నతాధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సంబరాలను వీక్షించారు. కోటబొమ్మాళి మండలం తిలారు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు మంత్రి అప్పలరామయ్య సతీమణి అప్పలనరసమ్మకు కలెక్టర్ దుశ్శాలువతో సత్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రవాణా, మత్స్య, వ్యవసాయ, పశుసంవర్ధక, విద్యా, మహిళా, శిశు అభివృద్ధి సంస్థ, విపత్తు స్పందన, అగ్నిమాపక, నీటిపారుదల, ఉద్యానశాఖ, గిరిజన సహకార సంస్థ, సీతంపేట సేంద్రియ అటవీ వ్యవసాయ ఉత్పత్తులు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను తిలకించారు. ఉత్తమ సేవలు అందజేసిన 254మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను జ్ఞాపికలతో సత్కరించారు. అలాగే జిల్లాప్రగతిని చాటేలా శకటాల ప్రదర్శన చేపట్టారు. వీటిలో స్త్రీ శిశు సంక్షేమశాఖ శకటానికి మొదటి స్థానం, గ్రామీణాభివృద్ధి సంస్థకు ద్వితీయ స్థానం, జిల్లా నీటియాజమాన్య సంస్థకు తృతీయస్థానం లభించింది. సంబంధిత అధికారులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. వేడుకల్లో ఎస్పీ రాధిక, జేసీ నవీన్, సీతంపేట ఐటీడీఏ పీవో కల్పనాకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సెట్ ఏఎస్పీ మణికంఠ, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఏఎస్పీ తిప్పేస్వామి, టెక్కలి సబ్‌కలెక్టర్ అహ్మద్, డీఆర్వో గణపతిరావు, ఆర్డీవోలు రంగయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్యప్రదర్శనలు

(శ్రీకాకుళం కల్చరల్)

విద్యార్థుల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నీరజా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనల్లో ఆరు పాఠశాలలు పాల్గొన్నాయి. 'రైతే రాజు' పేరిట శ్రీకాకుళం న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు చేపట్టిన నృత్యప్రదర్శనకు మొదటి బహుమతి లభించింది. శ్రీకాకుళం సాంఘీక సంక్షేమ పాఠశాల విద్యార్థుల థింసా నృత్యప్రదర్శన ద్వితీయస్థానం సాధించింది. దేశభక్తి గీతాల నృత్యప్రదర్శనతో పోలాకి కేజీబీవీ తృతీయ స్థానం కైవసం చేసుకుంది.



ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యప్రదర్శనలు



జిల్లా సంపూర్ణ అభివృద్ధికి చర్యలు: కలెక్టర్

జిల్లా సంపూర్ణ అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లఠ్కర్ వెల్లడించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఆయన మాట్లాడారు. 'జిల్లాలో 1465 గ్రామాల్లో భూముల రీసర్వే వేగవంతంగా జరుగుతోంది. ప్రతి భూకమతానికి భూ రక్షగా 7,81,711 సర్వే రాళ్లను పాతించాం. ఏ ఒక్క రైతు మోస పోకుండా 3,70,086 మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.618.38 కోట్లను చెల్లించాం. ప్రతి ఇంటికి శుద్ధ జలం అందించేందుకు చర్యలు చేపట్టాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా 2,15,034 ఇళ్లకు తాగునీరు అందించాం. ప్రతి ఇంటికీ ఫ్యామిలీ ఫిజీషియన్ వెళ్లి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లా సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ప్రజల జీవన విధానం మెరుగు పరిచేందుకు మూలపేట పోర్టు నిర్మాణం జరుగుతోంది. వ్యవసాయ రం గానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి.. విత్తనాలు, ఎరువులు రాయితీపై పంపిణీ చేస్తున్నాం. ఖరీఫ్ సీజన్‌లో సక్రమంగా నీటిని విడుదల చేశాం. వెబ్‌పోర్టల్ ద్వారా నిరుద్యోగ యువతకు వారి స్వస్థలాల నుంచే ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు చేపట్టాం. అలాగే 4.32 లక్షల జాబ్‌కార్డులను జారీచేశాం. జిల్లాలో ఉపాధిహామీ పథకం ద్వారా వేతనదారులకు 172.14 లక్షల పనిదినాలు కల్పించాం. రాష్ట్రస్థాయిలో సిక్కోలు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది' అని తెలిపారు.



స్త్రీ శిశు సంక్షేమశాఖ శకటానికి ప్రథమ స్థానం



శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లఠ్కర్, ఎస్పీ రాధిక, పోలీసులు



కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా న్యాయాధికారి జేపీ మౌలానా

కొత్త ఓటర్ల జాబితాలోనూ.. ఆత్మలున్నాయ్!

- హిరమండలంలో తొలగించని మృతుల ఓట్లు



హిరమండలం, జనవరి 26: ఎన్నికల సంఘం విడుదల చేసిన కొత్త జాబితాలోనూ ఆత్మల ఓట్లు కొనసాగుతున్నాయి. ఇంటింటా సర్వే చేసినా లోపాలు మాత్రం అలాగే ఉండటంపై ఓటర్లు విస్మయం చెందుతున్నారు. గతేడాది అక్టోబరులో విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో లోపాలు సరిచేసేందుకు బీఎల్‌వోలు ఇంటింటా సర్వే చేశారు. కుటుంబ సభ్యులు, మృతుల వివరాలు తెలుసుకున్నారు. హిరమండలం మండలంలో వందల సంఖ్యలో మృతుల ఓట్లు ఉన్నట్లు నిర్ధారించి తొలగించారు. అయినా కొంతమంది మృతుల ఓట్లు జాబితాలో ఉండడం చర్చనీయాంశమవుతోంది. హిరమండలం మేజర్ పంచాయతీలోని 268 పోలింగ్ కేంద్రంలో మొత్తం 847 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 34 మందికి పైగా మృతులు ఉన్నారు. ముసాయిదా జాబితాలో రాజకీయ పార్టీల నాయకులు వీటిని గుర్తించి బీఎల్‌వోల దృష్టికి తీసుకువెళ్లారు. తుది జాబితా పరిశీలిస్తే ఇంకా 18మంది మృతులు ఓటర్లుగా ఉన్నారు. లాడి అమ్మాజమ్మ మృతి చెంది చాలా ఏళ్లు అవుతోంది. ముసాయిదాలో గుర్తించి బీఎల్‌వోకు తెలియజేసినా తుదిజాబితాలో ఆమె ఓటు ఉంది. అలాగే రఘునాథపండా, లక్ష్మిలాడే, సింహాద్రి వెంకటతిరుపతిరావుతోపాటు పలువురు మృతుల ఓట్లు ఉన్నాయి. ఇలా చాలా కేంద్రాల్లోని ఓటర్ల జాబితాల్లో మృతుల ఓట్లు ఉన్నట్లు రాజకీయపార్టీల నాయకులు చెబుతున్నారు.

వచ్చేనెల 5న లోకేశ్ రాక

- టీడీపీ కార్యకర్తలతో సమన్వయ సమావేశం

నరసన్నపేట, జనవరి 26: 'టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వచ్చే నెల 5న నరసన్నపేట రానున్నారు. కార్యకర్తలతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించనున్నారు' అని నియోజకవర్గ ఇన్‌చార్జి బగ్గు రమణమూర్తి తెలిపారు. ఇచ్ఛాపురం, పలాస, నరసన్నపేట నియోజకవర్గ కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్టు సమాచారం వచ్చిందన్నారు. ఈ మేరకు సభాస్థలాన్ని ఏర్పాటు చేసేందుకు శుక్రవారం జమ్ము జంక్షన్ వద్ద ఒక లే అవుట్ ప్రాంతాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో శిమ్మ చంద్రశేఖర్, భైరి భాస్కరరావు, గొద్దుచిట్టిబాబు, కింజరాపు రామారావు, బోయిన సతీష్ పాల్గొన్నారు.



లోకేశ్ సభకు స్థలాన్ని పరిశీలిస్తున్న బగ్గు రమణమూర్తి, టీడీపీ నాయకులు

ఇక 5 రోజులే!

- పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనకు సమీపిస్తున్న గడువు
- పాఠశాలల్లో 'నాడు-నేడు' పేరిట కొనసాగుతున్న పనులు
- నిధుల సమస్యతో ఉపాధ్యాయుల సతమతం



- ఇది ఇచ్ఛాపురం మండలంలోని బూర్జపాడు పోలింగ్ కేంద్రం. ఇక్కడ 570 మందికిపైగా ఓటర్లు ఉన్నారు. నిధులు లేక ఈ పాఠశాల (పోలింగ్ కేంద్రం)లో నాడు-నేడు పనులు నిలిచిపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. పనులు పూర్తి కావాలంటే కొన్నినెలల సమయం పట్టే అవకాశం ఉందని నిర్వాహకులు చెబుతున్నారు.



- ఇది ఇచ్ఛాపురం పట్టణం బెల్లుపడలోని పోలింగ్ కేంద్రం. దీని పరిధిలో 470 మందికిపైగా ఓటర్లు ఉన్నారు. ఈ పురపాలక ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనులు సాగుతున్నాయి. మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం కల్పించాలి. రోలింగ్ ర్యాంపులు వేయించాలి.

(ఇచ్ఛాపురం రూరల్)

పోలింగ్ కేంద్రాల్లో వసతుల ఏర్పాటుకు నిర్వహణ నిధుల సమస్య వెంటాడుతోంది. పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన పాఠశాలల్లో ఈ నెలాఖరులోగా మౌలిక సదుపాయాలు కల్పించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆయా కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు, దివ్యాంగుల కోసం ర్యాంపులు కల్పించాలన్న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సూచనలతో ఈ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా జిల్లాలో చాలా పాఠశాలల్లో నాడు-నేడు రెండో విడత కింద పనులు కొనసాగుతున్నాయి. పోలింగ్ కేంద్రాల్లో వసతుల ఏర్పాటుకు ఇంకా ఐదు రోజులే గడువు ఉండడంతో ఉపాధ్యాయుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

జిల్లావ్యాప్తంగా 2,357 పోలింగ్ కేంద్రాలకుగాను సగం కేంద్రాల్లో మౌలిక వసతులు కరువయ్యాయి. చాలా ప్రాంతాల్లో నాడు-నేడు రెండో విడత కింద పనులు ప్రారంభించి నిధుల కొరతతో వదిలేశారు. నిధుల కొరత ఉంటే సమీప పాఠశాలల నిధులను సర్దుబాటు చేసుకోవాలన్న ఆదేశాలు ఉన్నాయి. పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు లేకుంటే ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహించాలని ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేశారు. నిధులు రాకుంటే తామేం చేస్తామని ప్రధానోపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలల నిర్వహణ నిధులు వాడుకోవాలని చెబుతున్నారు. ప్రస్తుతం పాఠశాలలకు 20 మంది లోపు విద్యార్థులుంటే రూ.10 వేలు, 100 మంది వరకు విద్యార్థులుంటే రూ.25 వేలు వంద మంది దాటితే రూ.50 వేలు, ఉన్నత పాఠశాలలకు రూ.లక్ష వరకు నిర్వహణ నిధులు ఇవ్వాల్సి ఉంది. ఈ ఏడాది కొన్ని పాఠశాలలకు మాత్రమే అరకొర నిధులు పక్క జిల్లాల నుంచి సర్దుబాటు చేశారు. దీంతో ప్రధానోపాధ్యాయులు ఇప్పటివరకు ఒక్కొక్కరి చేతి నుంచి పాఠశాల నిర్వహణకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేశారు. ఇప్పుడు పోలింగ్ కేంద్రాలకు కూడా ఖర్చు చేయాలంటే తమ వల్ల కాదని చేతులెత్తేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పన.. రెవెన్యూ శాఖకు సంబంధించిన వ్యవహారం. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రతీ తహసీల్దార్ తమ పరిధిలోని గ్రామ పంచాయతీ అధికారులతో మాట్లాడి ఈ ఏర్పాట్లు చేసేవారు. కానీ ఈసారి ఇందుకు భిన్నంగా పాఠశాల విద్యాశాఖను ఏర్పాట్లు చేయాలని సూచించడం ఏమిటని ఉపాధ్యాయులు వాపోతున్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా రెయిలింగ్, ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించడంతో పనుల నిర్వహణకు తాపీమేస్త్రీలను తామే సమకూర్చుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇచ్ఛాపురం తహసీల్దార్ ఎస్.గురుప్రసాద్ వద్ద 'ఆంధ్రజ్యోతి' ప్రస్తావించగా.. ఇబ్బందులు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో పాఠశాల పేరెంట్స్ కమిటీ నిధులతో మౌలిక వసతులు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.


నరసన్నపేట: జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి


పలాస: మునిసిపల్ కార్యాలయంలో...



టెక్కలి, సోంపేట కోర్టుల ఆవరణలో జెండా ఎగురవేస్తున్న న్యాయాధికారులు


పాతపట్నం: భారతమాత, జాతీయ నాయకుల వేషధారణలతో ర్యాలీచేస్తున్న విద్యార్థులు


రణస్థలం: ఎన్ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సీఐ పతాకావిష్కరణ

రాజ్యాంగ విలువలు కాపాడాలి

● ఘనంగా వాడవాడలా గణతంత్ర దినోత్సవం

ప్రతిఒక్కరూ రాజ్యాంగ విలువలను కాపాడాలని వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కార్యాలయాల ఎదుట జాతీయజెండాలను ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవం ప్రాధాన్యతను అధికారులు వివరించారు. -ఆంధ్రజ్యోతి బృందం


పోలాకి:ఈదులవలస ఆదర్శ పాఠశాలలో జెండాను ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ ప్రవీణ


కవిటి: ప్రగడపుట్టుగ పాఠశాలలో ఎమ్మెల్యే అశోక్ పతాకావిష్కరణ

కాశీబుగ్గ: కాశీబుగ్గలోని ఎస్‌బీఎస్ హైస్కూల్‌లో గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ బల్లగిరిబాబు మాట్లాడుతూ విలువలతో కూడిన రాజ్యాంగం గల దేశంగా భారత్ 75 ఏళ్ల పూర్తి చేసుకుందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


బహుమతులను అందజేస్తున్న మునిసిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు


శ్రీసాయిశిరీష హైస్కూల్‌లో గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కాశీబుగ్గ: జంటపట్టణాల్లోని చిన బడాంలో గల శ్రీసాయి శిరీష హైస్కూల్‌లో 75వ గణతంత్ర వేడుకలునిర్వహించారు. ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కవిటి భారతి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






పలాస, కోటబొమ్మాళి, సారవకోట, నందిగాం, జి.సిగడాం ఎంపీడీవో కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు




మందస, హిరమండలం, జలుమూరు తహసీల్దార్ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు


గార: అంపోలు వద్ద జిల్లా జైలులో..


అరసవల్లి : శ్రీకాకుళంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


అరసవల్లి : కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో..



ఎచ్చెర్లలోని 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో ..


ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరు పాఠశాలలో వేషధారణలో విద్యార్థులు


ఇచ్ఛాపురం: సైనిక్ కార్యాలయంలో ..



ఎచ్చెర్ల: అంబేడ్కర్ వర్సిటీ, ట్రిపుల్ ఐటీలో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం


సరుబుజ్జిలి: నందికొండ ప్రాథమిక పాఠశాలలో..


శ్రీకాకుళం క్రైం: జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో...


మెళియాపుట్టి: జలగలింగుపురంలో బాబుష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు


సంతబొమ్మాళి: చెట్లతాండ్రలో సమావేశం నిర్వహిస్తున్న నాయకులు


కొత్తూరు: మాతలలో బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహిస్తున్న సాగర్

రాష్ట్రంలో అరాచక పాలన

● వైసీపీపై టీడీపీ నాయకుల ధ్వజం

రాష్ట్రంలో వైసీపీప్రభుత్వం అరాచకపాలన సాగిస్తోందని టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. శుక్రవారం జిల్లాలో పలుచోట్ల బాబుష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. బాండ్లు పంపిణీచేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే అమలుచేసే పథకాలను, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.

● మెళియపుట్టి: చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి జరుగుతుందని పాతపట్నం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కలమట వెంకటరమణమూర్తి తెలిపారు. జలగలింగుపురం, దీనబందుపురం, వెంకటాపురం సంబంధించి క్లస్టర్ సమావేశం నిర్వహించారు. అనంతరం బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యు.వసంత్, సర్పంచ్ అనురాధగణపతి, మాజీ వైస్ ఎంపీపీ బి.దినకరరావు, మాజీ సర్పంచ్ భాస్కరరావు పాల్గొన్నారు.

● హిరమండలం: టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి కలమటవెంకటరమణ పిలుపునిచ్చారు. హిరమండలంలో వివిధ పంచాయతీల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.బుచ్చిబాబు,బర్రి సురేష్,చెట్టు శ్రీనివాసరావు, కె.సింహాచలం,దారుపు డిల్లేశ్వరరావు, గోళ్ల సింహాచలం పాల్గొన్నారు.

● టెక్కలి:వైసీపీ ప్రభుత్వానికి ఇవే చివరి ఎన్నికలని టీడీపీ నాయకులు పీఎంజే బాబు, సుధాకర్ తెలిపారు. శుక్రవారం టెక్కలి పార్టీ కార్యాలయంలో బీఎల్వోలు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో సురవరపు తిరుపతిరావు, లోలుగు ఉత్తేజ్, టీడీపీ మండలాధ్యక్షుడు బగాది శేషగిరి, హనుమంతు రామకృష్ణ, బసవల అప్పలస్వామి, కోళ్ల లవకుమార్, దల్లి ప్రసాద్‌రెడ్డి, రెయ్యి ప్రీతీష్ పాల్గొన్నారు.

● టెక్కలి మండలంలోని రావివలసలో శుక్రవారం రాత్రి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్ఎల్‌నాయుడు ఆధ్వర్యంలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బడే జగదీష్, నర్తు కృష్ణారావు, పసుపతి, రాజు పాల్గొన్నారు.

● సంతబొమ్మాళి: రానున్న ఎన్నికల్లో తమ పార్టీకి పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని టీడీపీ మండల అధ్యక్షకార్యదర్శులు జీరు భీమారావు,రెడ్డి అప్పన్న తెలిపారు. చెట్లతాండ్ర, ఆరికవలస పంచాయతీల్లో పర్యటించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ అట్టాడ రాంప్రసాద్,పంగ అశిరినాయుడు, అరుణ్‌కుమార్,గున్న నర్సింహమూర్తి, సువ్వారి ప్రసాద్ పాల్గొన్నారు.

●జలుమూరు (సారవకోట): సారవకోట మండలంలోని బుడితి యూనిట్ పరిధిలో గల చీడిపూడిలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ ,యూనిట్ ఇన్‌చార్జి పొన్నాన శంకరరావు, నాయకులు నిక్కు జనార్దనరావు, కింజరాపు రామారావు, యాళ్ల వెంకటేష్ పాల్గొన్నారు.


టెక్కలి: రావివలసలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

● కొత్తూరు: చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ తెలిపారు. మాతలలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.

●పలాసరూరల్:మండలంలోని బంటుకొత్తూరు, కేశుపురం, పెద్దనారాయణపురంలో టీడీపీ ఆధ్వర్యంలో పల్లెపల్లెకు టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పీరికట్ల విఠల్‌రావు, కుత్తుమ లక్ష్మణ రావు, సంతోష్‌కుమార్,పోలాకి పాపారావు, జయచంద్రపాత్రో, హర్ష పాల్గొన్నారు.


టెక్కలి: మాట్లాడుతున్న పీఎంజే బాబు


సారవకోట మండలంలోని చీడిపూడిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు అందజేస్తున్న కత్తిరి వెంకటరమణ


పలాస రూరల్: కేశుపురంలో పల్లెపల్లెకు టీడీపీ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

వైసీపీపై తిరుగుబాటు ప్రారంభం

●టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

పలాస: వైసీపీ ప్రభుత్వంపై ప్రజాతిరుగుబాటు ప్రారంభమైందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తరిమికొడతారన్న భయంతోనే సీఎం జగన్మోహన్‌రెడ్డి తప్పుకుంటామని కథలు చెబుతున్నారని పేర్కొన్నారు. నా వెంట్రుకలు కూడా పీకలేరని, నన్ను నమ్మండి ప్లీజ్ అని, మిమ్మల్లే నమ్ముకుంటున్నామన్నా అని వరుసగా వ్యాఖ్యలు చేసిన సీఎం నేడు హ్యాపీగా దిగిపోతానని చెబుతుండడం వారి పతనానికి నిదర్శనమని తెలిపారు. రాష్ట్రంలో చేసిన అప్పుల వల్ల ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి ఆర్థిక పరిస్థితి చేరిందని పేర్కొన్నారు.పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించే వారిపై కూడా కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవానికి ముఖ్యమంత్రిని ఎప్పుడు దింపి రాష్ట్రాన్ని బాగుచేద్దామనే తలంపుతో ప్రజలు ఉన్నారని తెలిపారు. ఒక్కచాన్స్ అన్న పిలుపుతో ప్రజలు ఆయనకు సీఎం పదవిపై కూర్చోబెడితే మొత్తం రాష్ట్రాన్ని అథపాతానికి తొక్కారని పేర్కొన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో ముందు ఉంటే మన రాష్ట్రం మాత్రం వెనుకనుంచి ముందు సంఖ్యలో ఉందని ఎద్దేవా చేశారు.

'ఆదివాసీ యోధుల చరిత్రను వెలికితీయాలి'

పలాస రూరల్: మరుగున పడిన కళింగసీమ ఆదివాసీ యోధుల పోరాట చరిత్రను వెలుగులోకి తీసుకురావాలని రచయిత, పరిశోధకుడు బద్రి కూర్మారావు తెలి పారు. విజయనగరం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యా లయంలో రెండురోజుల పాటు జరిగిన రైటింగ్ ఆఫ్ ట్రైబల్ హిస్టరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెమినార్‌లో కూర్మారావు పత్ర సమర్పణ చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాటి మద్రాసు ప్రెసిడెన్సీలో పూర్వపు గంజాం, వైజాగ్ ప్రాంతంలో కళింగసీమలో బ్రిటీష్‌వారిని ఎదురించి అశువులు బాసిన కొర్ర మల్లయ్య తాత్రాజుల చరిత్ర ఇంతవరకూ వెలుగులోకి రాలేదని పేర్కొన్నారు. 19వ శతాబ్దంలోనే బ్రిటీష్ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీ వీరుల త్యాగాలను భావితరాలకు అందించాలని కోరారు. అండమాన్ జైలులో శిక్ష అనుభవించిన పండు పడాల్ (అల్లూరి అనుచరుడు) చరిత్ర కూడా వెలికితీయాలని కోరారు. సెమినార్‌లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన చరిత్ర, మానవశాస్త్రాలు, ఆర్థికశాస్త్ర ఆచార్యులు పరిశోధనలో పాల్గొన్నారని, వైస్‌ఛాన్సలర్, ప్రొఫెసర్ వి.కట్టిమణి పత్ర సమర్పులకు సర్టిఫికెట్లు అందజేశారని తెలిపారు.

విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి

● జంట పట్టణాల్లో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ


కాశీబుగ్గలో ర్యాలీ నిర్వహిస్తున్నరైతు, కార్మిక సంఘాల నాయకులు

కాశీబుగ్గ: కేంద్ర ప్రభుత్వం విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని రైతు,కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జంటపట్టణాల్లోని కాశీబుగ్గ పెట్రోల్ బంక్ నుంచి పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ట్రాక్టర్, ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా రైతు,కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ స్వామినాధన్‌కమిటీ సిఫారసులమేరకు మద్దతుధరల చట్టం చేయాలని, రైతుల రుణాల మాఫీ, రుణ ఉపశమన చట్టం చేయాలని, నాలుగు లేబర్‌కోడ్లను రద్దుచేయాని, కార్మికులకు కనీసవేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్‌లో రూ.రెండు లక్షల కోట్లు కేటాయించి, 200రోజులకు పెంచి రెండుపూటలు పనికల్పించి,వేతనం రూ.600 చెల్లించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కూలీ సంఘం నాయకులు మాధవరావు, అజయ్‌కుమార్, భాస్కరరావు, బాలాజీరావు, శ్రీనివాస్, వెంకటరమణ, బాలకృష్ణ పాల్గొన్నారు.

రేపు అండర్-14 రగ్బీ జట్ల ఎంపికలు

టెక్కలి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు అండర్-14 రగ్బీ బాలబాలికల జిల్లాజట్లు ఎంపికలు నిర్వహించనున్నట్లు నిర్వాహక కార్యదర్శి బాడాన నారాయణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2010 నుంచి 2013వ సంవత్సరంలో జన్మించిన వారు అర్హులని,వారి ఆధార్‌కార్డు, జననధ్రువపత్రంతోపాటు హాజరుకావాలని కోరారు. ఫిబ్రవరి 3, 4 తేదీల్లో విశాఖజిల్లా భీమిలిలో జరిగే సబ్‌జూనియర్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఈ ఎంపికచేసిన అండర్-14 బాలబాలికల జట్లు పాల్గొంటాయని తెలిపారు. వివరాలకు 8500007272 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

రామ శోభాయాత్ర

కోటబొమ్మాళి: అయోధ్య రామమందిరం ప్రతిష్ఠ దిగ్విజయంగా జరగడంతో శుక్రవారం రామశోభాయాత్ర ద్విచక్రవాహన ర్యాలీరామభక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్థానిక శివకేశవ ఆలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ మండలంలో పలుగ్రామాల్లోని రామమందిరాలు దర్శించుకుని హరిశ్చంద్రపురం రామమందిరం వరకు సాగింది. కార్యక్రమంలో రామభక్తులు మెట్ట తిరుపతిరావు, దుక్క రామకృష్ణ పాల్గొన్నారు.


కోటబొమ్మాళిలో శోభాయాత్ర నిర్వహిస్తున్న రామభక్తులు

ఉత్తమ సేవలకు పురస్కారం

కలెక్టరేట్/ అర్బన్: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు కలెక్టర్ శ్రీకేష్ బి.లఠ్కర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సంస్కృతిక, నృత్య, వివిధ శకటాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి.



డ్రిల్ చేస్తున్న వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు





ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా నీటియాజమాన్య సంస్థల శకటాలు



ఎ.విజయకుమార్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్, శ్రీకాకుళం | ఎం.సత్యప్రభాకర్, ఈఈ, ఏపీఎంఎస్ఐడీసీ, శ్రీకాకుళం | చల్లా ఓబులేసు, కమిషనర్, నగరపాలక సంస్థ, శ్రీకాకుళం | కె.వెంకట్ ఉజ్వల్, జిల్లా యువజన అధికారి ఎన్‌వైకే | శ్రీకాకుళం, పి.వాసుదేవరావు, నోడల్ అధికారి | డి.రమణమూర్తి, సూపరింటెండెంట్ ఇ-సెక్షన్, శ్రీకాకుళం | పి.రాజారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్, డీ-సెక్షన్, కలెక్టరేట్ | ఎస్.అప్పన్న, ఆఫీసు సబార్డినేట్, సీ-సెక్షన్, కలెక్టరేట్ | ఆర్.అప్పలరాజు, తహసీల్దార్, ఎల్ఎన్ పేట | కె.మధుబాబు, డీటీ, సారవకోట | కె.వేణు, సబ్ రిజిస్ట్రార్, రణస్థలం | కలెక్టర్ శ్రీకేష్ బి.లఠ్కర్ నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న ఐ.ధర్మారావు, హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, అసిస్టెంట్ డైరెక్టర్



టి.సత్యనారాయణ, తహసీల్దార్, ఎచ్చెర్ల | డి.పద్మావతి, డీటీ, సరుబుజ్జిలి | ఆర్.సూర్యనారాయణ, డీఐ, సర్వే, శ్రీకాకుళం | డి.అమరనాథ్, డీటీ, సివిల్ సప్లై, ఆమదాలవలస | బి.గోపాలరావు, డీటీ, ఎన్‌ఫోర్స్‌మెంట్, శ్రీకాకుళం | ఎస్.శ్రీనివాసరావు, జిల్లా కోఆర్డినేటర్, విజన్‌టెక్ | ఎ.దామోదరరావు, ఏపీఎస్‌సీఎస్‌సీఎల్, అసిస్టెంట్ మేనేజర్ | బి.విజయకుమార్, డీఎస్పీ, ఎస్సీ, ఎస్టీ సెల్, శ్రీకాకుళం | ఎ.విజయకుమార్, సీఐ, శ్రీకాకుళం రూరల్ | జి.నారాయణస్వామి, ఎస్ఐ, హిరమండలం | బి.హైమావతి, ఎస్ఐ, సోంపేట | ఎం.అప్పారావు, ఏఆర్ ఎస్ఐ ఎచ్చెర్ల | ఎస్.కిరణ్‌కుమార్, డీఎస్పీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ | రాజులునాయుడు, సీఐ, ఎస్ఈబీ, శ్రీకాకుళం



పి.అశోక్, ఫైర్ అధికారి, రణస్థలం | జి.రమణమూర్తి, లీడింగ్ ఫైర్‌మన్, కొత్తూరు | పి.భానుమూర్తి, ఫారెస్టు బీట్ అధికారి, కాశీబుగ్గ | డి.దుర్గాప్రసాద్, ఏఎంవీఐ, శ్రీకాకుళం | బి.కృష్ణారావు, డిప్యూటీ సూపరింటెండెంట్, జైల్స్, శ్రీకాకుళం | పి.జోగారావు, ఎస్ఐ, ప్రొహిబిషన్/ఎక్సైజ్, శ్రీకాకుళం | ఎస్.రామినాయుడు, డీఈఈ, ఆర్అండ్‌బీ సోంపేట | బి.నారాయణరావు, డీపీఎం, ఎల్‌హెచ్, డీఆర్డీఏ, శ్రీకాకుళం | టి.సత్యం, డఫేదారు, డీఆర్డీఏ, శ్రీకాకుళం | డి.రాధామాధవి, పీఓ, ఐసీడీఎస్, గార | కేవీ రమణ, డీసీపీవో, ఐసీపీఎస్, శ్రీకాకుళం | ఎం.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, మందస | డి.హేమచంద్రరావు, శిల్పి, శ్రీకాకుళం | పి.లోకేశ్వరి, నృత్య గురువు, శ్రీకాకుళం



డి.సురేష్‌కుమార్, ఫిషరీస్ అధికారి, శ్రీకాకుళం | ఎల్.సంతోష్, ఏఈ, శ్రీకాకుళం కార్పొరేషన్ | కె.ఫణీంద్ర, ఎంపీడీవో, కోటబొమ్మాళి | ఆర్ఎస్ ప్రసాద్, డీఈఈ, పీఆర్ పాతపట్నం | జీవీ రాజశేఖర్, ఏడీ, వెటర్నరీ హాస్పిటల్, గార | ఎం.అనూష, హార్టికల్చర్ అధికారి, రణస్థలం | పి.రామరత్నం, డ్రైవర్, డీఐపీఆర్వో | పి.చైతన్య కుమార్, రెడ్‌క్రాస్, శ్రీకాకుళం | డి.దేవేంద్రరావు, ప్రిన్సిపాల్, దుప్పలవలస | పీవీ సత్యనారాయణ, ప్రిన్సిపాల్, రాగోలు | బి.మల్లేశ్వరరావు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, శ్రీకాకుళం



జాతీయ జెండాతో చిన్నారుల ప్రదర్శన

లోయిలో పడిన ద్విచక్రవాహనం.. యువకుడు మృతి

కంచిలి: కత్తివరం ఫీచు ఫ్యాక్టరీ సమీపాన గల టర్నింగ్‌లో ద్విచక్ర వాహనం అదుపు తప్పి లోయలో పడిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఒరియా నారాయణపురానికి చెందిన జన్ని గోపాల్(25) తన స్నేహితుడు దష్య చూడామణితో బైక్‌పై వెనుక కూర్చొని వస్తున్నాడు. పీచ్ ఫ్యాక్టరీ మలుపులో బైక్ అదుపు చేయలేక పక్కనే ఉన్న లోయిలో పడిపోవడంతో వెనుక కూర్చున్న గోపాల్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలై చూడామణిని సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ బాలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి..

సోంపేట: స్థానికజాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్టు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. వేకువజామున గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం హరిపురం పీహెచ్‌సీకి తరలిస్తుండగా మృతిచెందినట్టు తెలిపారు. అతడి వయస్సు 55 నుంచి 60 ఏళ్ల ఉండొచ్చని తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు స్పష్టం చేశారు.

అనుమానాస్పద స్థితిలో టెన్త్ విద్యార్థి..

కొమ్మాది: విశాఖ జిల్లా పీఎం పాలెంలోని మారికవలసలో పదో తరగతి విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం.. శ్రీకాకుళం నగరం ఇలిసిపురం ప్రాంతానికి చెందిన ప్రైవేట్ వైద్యుడు రవికుమార్ కుమారుడు ఎన్.నిఖిల్ వినాయక్ (15) మారికవలసలోని ఓ ప్రైవేట్ పాఠశాల వసతిగృహంలో ఉంటూ పదో తరగతి చదువుతున్నాడు. ఆరో తరగతి నుంచి అదే పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు. గత ఏడాది ఆగస్టులో పాఠశాలలో తోటి విద్యార్థులతో గొడవ జరిగి గాయపడడంతో కుటుంబ సభ్యులు అతన్ని ఇంటికి తీసుకువెళ్లి కొద్దిరోజుల తర్వాత తిరిగి పాఠశాలకు పంపించారు. కాగా ఈనెల 24న హాస్టల్ ఇన్‌చార్జి, రవికుమార్‌కు ఫోన్ చేసి నిఖిల్‌కు జ్వరంగా ఉందని ఆస్పత్రిలో చూపించాలని చెప్పడంతో అతనికి రూ.వెయ్యి ఫోన్‌పే చేశారు. దీంతో హాస్టల్ సిబ్బంది విద్యార్థికి చికిత్స చేయించారు. అనారోగ్యం వల్ల శుక్రవారం ఉదయం జెండా వందనానికి వెళ్లకుండా టిఫిన్ చేసి రూమ్‌లోనే ఉన్నాడు. మధ్యాహ్నం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందినట్టు తోటి విద్యార్థులు గుర్తించి ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థి జేబులో టెన్త్ ఫెయిల్ అవుతానన్న భయంతో ఆత్మహత్య చేసుకుంటున్నట్టు సూసైడ్ లెటర్ ఉంది. కాగా తమ కుమారుడి మృతిపై అనుమానం ఉందని ఆ దిశగా దర్యాప్తు చేయాలని మృతుడి తల్లిదండ్రులు పోలీసులను కోరారు. ఈమేరకు పోలీసులు అనుమానాస్పద స్థితి మృతిగా కేసు నమోదు చేశారు.

36 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

ఆమదాలవలస: ఆమదాలవలస ఎస్‌బి పోలీసులకు శు క్రవారం 36 మద్యం సీసాలతో పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు ఎస్ఈబి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.రాజారావు తెలిపారు. పోలీసులు అందించిన వివివరాలు ప్రకారం సరుబుజ్జిలి మండలం చిగురువలస గ్రామానికి చెందిన నేతింటి భాస్కరరావు అనే వ్యక్తి 36 మద్యం సీసాలతో పట్టుబడడం జరిగిందన్నారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ అనంతరం స్టేషన్ బెయిల్‌పై విడుదల చేయడం జరిగిందన్నారు.

జగన్‌కు ప్రజా తిరుగుబాటు భయం

అరసవల్లి: ఇప్పుడు సీఎం జగన్‌రెడ్డి మాటలు విం టుంటే ప్రజా తిరుగుబాటు భయం పట్టుకుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే దాదాపు రూ.10లక్షల కోట్లు అప్పు చేసి, పథకాల పేరుతో దోచుకున్నావని ఆరోపించారు. ఇక అప్పు పుట్టే పరిస్థితి లేదు, జీతాలిచ్చే పరిస్థితి లేదు, పరిశ్రమలు రాకుండా వాటాల కోసం బెదిరింపులకు పాల్పుడుతున్నా రని మండిపడ్డారు. నాణ్యమైన విద్యలో 2018లో దేశంలో 3వ స్థానంలో ఉన్న రాష్ట్రం నేడు 19వ స్థానానికి పడిపో యిందని, ఇదేనా అభివృద్ధి అని నిలదీశారు.

తెలుగుదేశం పార్టీలో చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ

సోంపేట: బాతుపురం, గొల్లగండి గ్రామాల్లోని పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో శుక్రవారం చేరాయి. బాతుపురం గ్రామానికి చెందిన ఉత్తరాల బ్రహ్మానందం, ఉత్తరాల కృష్ణారావు, ఉత్తరాల అలేఖ్, మహిమారావ్, ప్రసాద్, ప్రతాప్, సవర అప్పారావు, సాగర్ రౌళో, సవర విజయ్‌తో 16మంది చేరగా, గొల్లగండి గ్రామంలో గజ్జి నేతాజీ, గజ్జి దుర్యోధన, గజ్జి సాంబయ్య, పిన్నింటి మాధవరావుతో 30 కుటుంబాలు ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే బెందాళం అశోక్, పలాస నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి గౌతు శిరీష ఆధ్వర్యంలో టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్, పార్టీ మండల అధ్యక్షుడు మద్దిల నాగేశ్, మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, ఆర్.వెంకటరమణ, సాహుకారి దివాకర్ తదితరులు ఉన్నారు.

ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో జిల్లా వాసులు



బైక్ విన్యాసంలో పాల్గొన్న భాగలక్ష్మి



నృత్య ప్రదర్శన చేస్తున్న శ్రీలత

ఎచ్చెర్ల: ఢిల్లీలో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎచ్చెర్ల మండలం అజ్జరాం గ్రామానికి చెందిన గేదెల భాగ్యలక్ష్మి బైక్ విన్యాసంలో పాల్గొని ఆకట్టుకుంది. ఈమె అస్సాంలో సీఆర్‌పీఎఫ్ జవాన్‌గా విధులు నిర్వరిస్తూ.. బైక్ విన్యాసంలో పాల్గొన్నారు. డిగ్రీ పూర్తిచేసిన భాగ్యలక్ష్మి రెండేళ్ల కిందట స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ)లో ప్రతిభ చూపి సీఆర్‌పీఎఫ్‌కు ఎంపికైంది.

నృత్య ప్రదర్శనలో..

ఆమదాలవలస: దేశ రాజధాని న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమదాలవలస పట్టణానికి చెందిన కూన శ్రీలత కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొని ఆకట్టుకుంది. కూచిపూడి నృత్య విద్యాలయంలో పీజీ చదువుతున్న శ్రీలత అక్కడి నాటాచార్యులు యేలేశ్వరరావు శ్రీనివాసులు నృత్య సారథ్యంలో ఈ ప్రదర్శనకు ఎంపికైంది.

డొంకలపర్తలో బాబు ష్యూరిటీ



బూర్జ: డొంకలపర్త గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ శుక్రవారం నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు జడ్డు కృష్ణ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరప త్రాలు అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు టంకాల బెనర్జీ, జడ్డు శ్రీరాములు, జడ్డు నారాయణరావు, జడ్డు మనోజ్‌కుమార్, అల్లాడ నాగరాజు, సింహాచం, సాయి పాల్గొన్నారు.

డీసీసీబీలో గణతంత్ర దినోత్సవం



గుజరాతీపేట: దండివీధిలోగల జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో గణతత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని సీఈవో డి.వరప్రసాద్ ఎగురవేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, సీనియర్ అధికారులు జీఎం సింహ, జగదీష్, డీజీఎంలు సీహెచ్ బసవలింగం, ఎస్వీఎస్ సత్యనారాయణ, సి.రమేష్, జి.రామకృష్ణారావు, ఆర్కే భాస్కరరావు, బి.దశరథరామ్, కె.ఉపేంద్రుడు, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

● **శ్రీకాకుళం క్రైం:** జిల్లా పోలీసు కార్యాలయంలో ఎంపీ జీఆర్ రాధిక జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. ఏఎస్పీలు వీఎన్ మణికంఠ, టీపీ విఠలేశ్వర్, జే.తిప్పేస్వామి, డీఎస్పీలు వై.శృతి, విజయ్‌కుమార్, కేఎస్ వాసన్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని డ్రైవర్ మృతి

నరసన్నపేట: మడపాం టోల్‌ప్లాజా వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని ట్రాక్టర్ డ్రైవర్ బుజ్జి శంకర్(41) శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందినట్లు ఎస్ఐ సింహాచలం తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. లావేరు మండలంలోని కేశవరాయునిపాలెంకు చెందిన బుజ్జి శంకర్ సర్వేకర్రలు లోడ్ కోసం మడపాం ట్రాక్టరుపై వచ్చాడు. కర్రలు లోడ్ చేసిన తర్వాత మడపాం నుంచి చిలకపాలెం వెళ్లే మార్గంలో టీ కోసం ట్రాక్టరు పక్కకు ఆపి రోడ్డు క్రాస్ చేస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో శంకర్ అక్కడక్కడే మృతిచెందారు. ఆయనకు భార్య లక్ష్మీ, తల్లిదండ్రులు లక్షుమమ్మ, పద్మనాభం ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి మృతిచెందడంతో భార్య లక్ష్మి రోదిస్తోంది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

సూదికొండకాలనీలో యువకుడి ఆత్మహత్య

పలాస: పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లోని సూదికొండకాలనీకి చెందిన మార్పు వెంకటరమణ(24) ఇంట్లో ఉరిపోసుకొని శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. వెంకటరమణ తల్లిదండ్రులు కూలీపనులు చేసుకుని జీవిస్తున్నారు. వెంకటరమణ ప్రైవేటు కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల వరకూ అందరితో కలిసి ఉండి పది గంటల తరువాత ఈ అఘాయత్యానికి పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సిఉంది. సంఘటన స్థలాన్ని కాశీబుగ్గ సీఐ వివేకానంద పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

పశువుల అక్రమంగా తరలింపుపై కేసు నమోదు

కోటబొమ్మాళి: జాతీయరహదారి జర్జంగి సమీపంలో శుక్రవారం వేకువ జామున కవిటి మండలంలోని గొర్లపాడు సంత నుంచి తూర్పుగోదావరి జిల్లా మండపేటకు వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న ఆరు గేదెలను పట్టుకున్నట్లు ఎస్ఐ షేక్‌మహ్మద్‌అలీ తెలిపారు. ఈ మేరకు డ్రైవర్ మిరి యాల వెంకటరమణ, వ్యాన్ ఓనర్ బూరి లింగయ్యలపై కేసు నమోదు చేశామని చెప్పారు. శుక్రవారం వేకువజా మున జర్జంగి సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న ఆరు పాడిగేదెలను పట్టుకు న్నట్లు తెలిపారు. గేదెలకు కొత్తవలస గోశాలకు తరలించామని ఎస్ఐ చెప్పారు.

అత్యాచారం కేసులో వృద్ధుడికి రిమాండ్

కోటబొమ్మాళి: మండలంలోని ఓ గ్రామానికి చెందిన వృద్ధుడికి శుక్రవారం కోటబొమ్మాళి జూనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టు 14రోజులు రిమాండ్ విధించింది. ఇటీవల తన మనవరాలిపై వృద్ధుడు అత్యాచారానికి పాల్పడిన విషయం విదితమే. కాగా ఈ విషయమై కోర్టు ఆయనకు రిమాండ్ విధించడంతో జిల్లా జైలుకు తరలించినట్టు ఎస్ఐ షేక్ మహమ్మద్ ఆలీ తెలిపారు.

టీడీపీ ఫ్లెక్సీలు ధ్వంసం



నరసన్నపేట: పట్టణంలో జమ్మిజంక్షన్, పల్లిపేట రోడ్డు తదితర ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన టీడీపీ ఫ్లెక్సీలను శుక్రవారం తెల్లవారు జామున ధ్వంసంచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడు తూ టీడీపీకి వస్తున్న ఆదరణ ఓర్వలేక ముఖ్య జంక్షన్లు వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు చించివేయడం పైశాచిక ఆనందమన్నారు. అధికార పార్టీ నాయకులు కవ్వింపు చర్యలు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్ప దని హెచ్చరించారు. టీడీపీ మేనిఫెస్టోలో పొందుపరి చిన ఆరుగ్యారెంటీలు ఫ్లెక్సీలను ధ్వంసం చేయడంపై టీఎన్ఎస్ఎఫ్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘన

టెక్కలి: రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోందని జనసేన జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ ఆరోపించారు. శుక్రవారం టెక్కలిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ ఫలాలు అందరికీ అందే పరిస్థితి లేదని, అభివృద్ధి, సంక్షేమం ప్రజల దరి చేరలేదని తెలిపారు. జనసేన, టీడీపీ ఉమ్మడిగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాయని చెప్పారు. ఆమదాలవలస, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జిలు పేడాడ రామారావు, కణితి కిరణ్‌కుమార్, జనసేన నాయకులు సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం

ఇచ్ఛాపురం: పట్టణానికి చెందిన మాజీ సైనికోద్యోగి కెప్టెన్ దక్కత సుమన్‌రెడ్డి రూ.4 లక్షలు వెచ్చించి సురంగిరాజా మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను శుక్రవారం ప్రారంభించారు. ప్రతీ రోజూ వాకింగ్ చేసేవారికి, యువతకు ఇది ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. దీనిని జూనియర్ క్రికెటర్ దట్టి నిఖిత సాయి ప్రారంభించారు.

ధర్మానకు స్వప్రయోజనాలే మిన్న

అరసవల్లి: మంత్రి ధర్మాన ప్రసాదరావుకి ప్రజా ప్రయోజనాల కన్నా స్వప్రయోజనాలకే పెద్ద పీట వేస్తారని మాజీమంత్రి, టీడీపీ సీనియర్ నాయకుడు గుండ అప్పల సూర్యనారాయణ విమర్శించారు. జిల్లా స్థాయిలో ఎగ్జిక్యూటివ్ హెడ్ అయిన కలెక్టర్‌పై కూడా ఒత్తిడి తెచ్చి పనులు చేయించుకోవడం చాలా బాధాకరమన్నారు. శుక్రవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పెద్దపాడు దగ్గర పట్టణ పేదల కోసం జాతీయ రహదారి పక్కన 27 ఎకరాలు సేకరిస్తే, ప్రైవేట్ వ్యక్తుల ప్రయోజనాల కోసం ఆ భూమి ఇళ్ల స్థలాలకు పనికి రాదని డీనోటిపై చేయించారని, ప్రస్తుతం ఆ స్థలం అధిక మొత్తానికి అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీలో, ప్రైవేట్ బస్టాండ్ కోసం భూ సేకరణ చేస్తే ఆ భూమిని కూడా డీనోటిపై చేయడంతో ప్రస్తుతం అది ఒక కాంప్లెక్స్‌గా మారి చివరకు ఒక కార్పొరేట్ సంస్థగా మారిందన్నారు. శ్రీకాకుళం ఆమదాలవలస రోడ్డు పనులు పూర్తి చేస్తే ప్రజలు ఎంతో సంతోషిస్తారన్నారు.

చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యం

రణస్థలం: చంద్రబాబును సీఎం చేయడమే తన లక్ష్యమని పొందూరు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ, జనసేన పార్టీల నేతృత్వంలో మరో మూడు నెలల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు జరుగుతోందన్నారు.

ఎక్సైజ్ శాఖలో బదిలీలు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడేళ్లకు పైబడి ఒకే జిల్లాలో పని చేస్తున్న ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్లను శుక్రవారం బదిలీ చేశారు. విశాఖ జోన్ పరిధిలో 14 మందికి బదిలీలు అయ్యాయి. విశాఖ డిపో-2 పరిధిలో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా ఐఏ బేగమ్‌ను విజయనగరం జిల్లా నెల్లిమర్ల డిపో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. అనకాపల్లి డిపోలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎన్.శ్రీనివాసరావును శ్రీకాకుళం డి స్టిలరీ వింగ్‌కు బదిలీ చేశారు. డిపో-2 పరిధిలోని జెర్రిపోతుల పాలెంలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న పి.మురళీధర్‌ను పార్వతీపురం మన్యం జిల్లాకు రిటైల్ మానిటరింగ్ అధికారిగా, అనకాపల్లి జిల్లాలో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎం.ఇందుమతిని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా, విశాఖపట్నం డిపో-1 పరిధిలోని వెల్లంకిలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస్‌ను విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా, నెల్లిమర్ల రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావును విశాఖపట్నం-2 డిపో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా, పార్వతీపురం మన్యం జిల్లా ఆఫీస్‌లో పనిచేస్తున్న సీహెచ్ చక్రవర్తిని విశాఖపట్నం రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా, శ్రీకాకుళంలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కె.సూర్యకుమారిని అనకాపల్లి రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్ పనిచేస్తున్న ఎస్వీ రమణమూర్తిని విశాఖపట్నం డిస్టిలరీ వింగ్‌కు, విజిలెన్స్ వింగ్‌లో పనిచేస్తున్న కేవైఎన్‌బీఆర్ కుమార్‌ను విశాఖపట్నం, విజయనగరం డిస్టిలరీ వింగ్‌కు, సంకిలి షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పిన్నింటి శ్రీనివాసరావును విశాఖపట్నం-1 డిపో పరిధిలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. కోటపాడులోని పీఎంకే డిస్టిలరీస్‌లో పనిచేస్తున్న డి.శేషకుమారిని అనకాపల్లి డిపోకు, ఇచ్ఛాపురం సమీపాన పురుషోత్తపురం చెక్ పోస్టులో పనిచేస్తున్న కె.లక్ష్మిని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల డిపోకు, చిత్తూరు జిల్లా ఎంపీ డిస్టిలరీస్‌లో పనిచేస్తున్న కె.సునీతను శ్రీకాకుళం, విజయనగరం జిల్లా డిస్టిలరీ వింగ్‌కు బదిలీ చేశారు.